వ్యాప్తిని అడ్డుకుంటే అనారోగ్యం ఆమడదూరం

(ఆరోగ్యం)

- శరీరానికి లేదా శరీరంలో ఏదైనా అవయవానికి సోకే రుగ్మతను వ్యాధి అనవచ్చు.
- ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం 'ఆరోగ్యంగా ఉండటం అంటే పూర్తి శారీరక, మానసిక, సామాజికస్థితి మెరుగ్గా ఉండటం లేదా వ్యాధి, ఏ ఇతర బలహీనత లేకపోవడం'.
- మానవుల ఆరోగ్యానికి విఘాతం కలిగించేవి
  1. జన్యుపరమైన రుగ్మతలు– Sickle Cell Anaemia, Haemophilia వంటివి.
  2. పరిసరాలు – ఆహార అలవాట్లు, సామాజిక వాతావరణం, సాధారణ అలవాట్లు, అంతర్గత కణజాలాలు, అవయవాలు, అవయవ వ్యవస్థల్లోని లోపాలు, పరిశుభ్రత వంటివి.
  3. సామాజిక కారకాలు – పౌష్టికాహార లోపం, పేదరికం, అధిక జనాభా
- మానవుల్లో రోగాలు సంక్రమించడానికి కారణమయ్యే వాటిని 'రోగకారకాలు' అంటారు. అవి..



(ఎ) పోషక సంబంధ కారకాలు

- తీసుకొనే ఆహారంలో పోషకాలు లోపించడం వల్ల కూడా వ్యాధులు సంక్రమిస్తాయి. అందుకని ఆహారంలో విటమిన్లు, లవణాలు, కొవ్వు, మాంసకృత్తులు, పిండిపదార్థాలు తగు పాళ్లలో ఉండాలి.

(బి) రసాయన కారకాలు

- హార్మోన్‌లు, ఎంజైమ్‌లు, కాలుష్యకారకాలు, ఆమ్లాల వంటివి.

(సి) భౌతిక కారకాలు

- అణు సంబంధ ధార్మికత, ధ్వని, శీతల పరిస్థితులు, అధిక ఉష్ణ పరిస్థితులు

(డి) జీవ సంబంధ కారకాలు

- బ్యాక్టీరియా, వైరస్, శిలీంధ్రాలు, ప్రొటోజోవా వంటి సూక్ష్మజీవులు వ్యాధులను కలిగిస్తాయి.
- పోషకాహార లోపం, రసాయన, భౌతిక, జీవసంబంధ కారకాల వల్ల సంక్రమించే పలు రకాలుగా వర్గీకరించవచ్చు.
- పుట్టుకతో సంక్రమించే వ్యాధులు– జన్యుపరమైన అసంక్రామ్యతల వల్ల పుట్టుకతోనే సంభవించే వ్యాధులు ఇవి. ఉదాహరణకు, Sickle cell anaemia, Haemophilia, Colour Blidness, Down`s syndrome మొదలైనవి.
- వృద్ధాప్యంలో అవయవాల పనితీరు దెబ్బతినడం వల్ల వచ్చే వ్యాధులు. ఉదాహరణకు, ఎముకల అరుగుదల వల్ల ఏర్పడే కీళ్ల వ్యాధులు
- పోషకాహార లోపం వల్ల సంభవించే వ్యాధులు. విటమిన్ (ఎ)– దృష్టిలోపం, విటమిన్(బి1) – బెరిబెరి, విటమిన్(సి)– స్కర్వీ, విటమిన్(డి)– రికెట్స్, కాల్షియం– ఎముకలు, దంతక్షయం, అయోడిన్–గాయిటర్, ఇనుము–రక్తహీనత మొదలైనవి.
- అలర్జీలు – కాలుష్యకారకాలు, దుమ్ము, ధూళి వంటి అన్య పదార్థాల వల్ల
- మానసిక అసమతౌల్యం– Schizophernia, కుంగుబాటు వంటివి.
- స్వల్పకాల వ్యాధులు – స్వల్పకాలం పాటు ఉండే వ్యాధులు, జలుబు, దగ్గు, నిద్రలేమి మొదలైనవి.
- దీర్ఘకాలిక వ్యాధులు – క్యాన్సర్, స్థూలకాయం, మధుమేహం, ఎముకల బలహీనత వంటివి.
- జన్యు సంబంధ వ్యాధులు – జన్యుపరమైన ఉత్పరివర్తనల వల్ల సంభవిచే వ్యాధులు.
- అనువంశిక వ్యాధులు – వంశపారపర్యంగా సంక్రమించే వ్యాధులు
- హానికారక బ్యాక్టీరియా – బ్యాక్టీరియాల్లో కొన్ని మానవాళికి ప్రయోజనాలు చేకూర్చేవి ఉన్నా మరికొన్ని పలు వ్యాధులు సంక్రమించేందుకు కారణం అవుతున్నాయి. మైక్రోబ్యాక్టీరియం ద్వారా సంక్రమించే ట్యూబర్‌క్యులోసిస్ అనే వ్యాధి.
- హానికారక బ్యాక్టీరియా ప్రపంచవ్యాప్తంగా న్యుమోనియా వంటి వ్యాప్తికి కారణమవుతున్నాయి. స్ట్రెప్టోకోకస్, సూడోమోనాస్, షిజెల్లా, క్యాంపిలో బ్యాక్టర్, సాల్మోనెల్లా వంటివి కొన్ని హానికారక బ్యాక్టీరియాలకు ఉదాహరణలు– డిప్తీరియా, సిఫిలిస్, లెప్రసీ, టైఫాయిడ్, ధనుర్వాతం వంటి వ్యాధులు కలగడానికి ఈ హానికారక బ్యాక్టీరియాలే ప్రధాన కారణం.
- అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అధిక శిశు మరణాలు సంభవించడానికి ప్రధాన కారణం కూడా ఈ హానికారక బ్యాక్టీరియానే.

1. క్షయ
- ఇది మైక్రోబ్యాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల సంభవించే అంటువ్యాధి. సాధారణంగా ఊపిరితిత్తులకు సోకి ఇతర శరీర భాగాలకూ వ్యాపించే ప్రమాదం ఉంది.

2. న్యుమోనియా
- స్ట్రెప్టోకోకస్ న్యుమోనియే అనే బ్యాక్టీరియా వల్ల సోకే వ్యాధి. తీవ్ర జ్వరంతో కూడి ఊపిరితిత్తులు ప్రధానంగా శ్వాసనాళ గోడల్లో తన ప్రభావాన్ని చూపుతుంది. తీవ్రమైన పొడిదగ్గు, ఛాతీనొప్పి, జ్వరం, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి.

3. ధనుర్వాతం
- ఇది క్లాస్ట్రిడియం టెటాని అనే బ్యాక్టీరియా వల్ల వ్యాపిస్తుంది. దీని ప్రభావం ప్రధానంగా కండరాల్లో కనిపిస్తుంది.
- నేలలో ఉండే బ్యాక్టీరియా శరీరంపై ఉన్న గాయాల ద్వారా లోపలికి ప్రవేశించి శరీరమంతా వ్యాపించి కండరాలను బిగుతుగా మారుస్తుంది.
- దవడ కండరాల నుంచి తీవ్రత ప్రారంభమవుతుంది. జ్వరం, చెమటలు పట్టడం, తలనొప్పి, మింగడంలో ఇబ్బంది, అధిక రక్తపోటు, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి సోకిన మూడు నుంచి 21 రోజుల్లో లక్షణాలు బయటపడతాయి.
- కోలుకోవడానికి నెలలు పట్టవచ్చు. 10 శాతం కేసుల్లో మరణం కూడా సంభవిస్తుంది.

4. టైఫాయిడ్
- ఇది సాల్మోనెల్లా టైఫి వంటి బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. కొన్ని రోజులపాటు తీవ్రమైన జ్వరంతో వ్యాధి సోకిన వ్యక్తులు బాధపడతారు. స్వల్ప జ్వరంతో ప్రారంభమై 6 రోజుల నుంచి నెల రోజుల లోపల తీవ్రమైన జ్వరంగా మారుతుంది.

5. డిప్తీరియా
- ఈ అంటువ్యాధి కార్నిబ్యాక్టీరియం డిప్తీరియే అనే బ్యాక్టీరియా వల్ల సోకుతుంది. వ్యాధి లక్షణాలు, వ్యాధి సోకిన 2 నుంచి 5 రోజుల తరువాత బయటపడతాయి. తేలికపాటి గొంతునొప్పితో మొదలై జ్వరం వంటి లక్షణాలు క్రమక్రమంగా తీవ్రమవుతాయి.
- చాలా సందర్భాల్లో గొంతులో బూడిద రంగు లేదా తెలుపు మచ్చలు ఏర్పడతాయి. శ్వాస మార్గాల్లో ఇబ్బందుల వల్ల గురకవంటి దగ్గు ఏర్పడుతుంది. శోషరస గ్రంథుల్లో ఇన్ఫెక్షన్ వల్ల మెడభాగంలో వాపు సంభవిస్తుంది. మయోకార్డిటిస్, నరాల్లో వాపు, మూత్రపిండ సమస్యలు, రక్తఫలకికల సంఖ్య తగ్గడం వల్ల రక్తస్రావం వంటి సమస్యలు కలుగుతాయి. మయోకార్టిటిస్ వల్ల అసాధారణ హృదయ స్పందన రేటు కనపడుతుంది. నరాలవాపు వల్ల పక్షవాతం రావచ్చు. దీని నివారణకు DPT టీకాను ఇవ్వాల్సి ఉంటుంది.

6. సిఫిలిస్
- ఇది లైంగిక సంభోగం వల్ల సంభవించే అంటువ్యాధి. పాలిడమ్ జాతికి చెందిన ట్రిపోనిమా పాలిడమ్ అనే బ్యాక్టీరియా వల్ల ఈ వ్యాధి సోకుతుంది. వ్యాధి లక్షణాలు 4 దశల్లో దశలవారీగా కనిపిస్తాయి.

7. కుష్ఠు
- దీన్నే హాన్సెన్స్ వ్యాధి అని కూడా పిలుస్తారు. మైక్రోబ్యాక్టీరియమ్ లెప్రే (లేదా) మైక్రోబ్యాక్టీరియా లెప్రో మాటోసిస్ అనే బ్యాక్టీరియాల వల్ల సుదీర్ఘ కాలం ఇన్ఫెక్షన్ ఏర్పడుతుంది. ప్రారంభంలో లక్షణాలు ఏవీ బయటపడకపోయినా 5 నుంచి 20 సంవత్సరాల్లో బయటపడే అవకాశం ఉంది.

8. సెప్సిస్
- ఇది బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌ల వల్ల సంభవించే ఇన్ఫెక్షన్‌ల వల్ల, శరీర కణజాలం, అవయవాలపై పడే ప్రభావం వల్ల కలిగే ప్రాణాపాయస్థితిని సెప్సిస్‌గా పరిగణిస్తారు. సాధారణ లక్షణాలుగా జ్వరం, హృదయ స్పందన రేటు పెరగడం, శ్వాస రేటు పెరగడం, గాబరా వంటి లక్షణాలు కనిపిస్తాయి.

9. మైనింజైటిస్
- ఇది మెదడు, వెన్నుపాములను కప్పి ఉంచే రక్షణ పొరల్లో తీవ్రవాపు వల్ల కలిగే వ్యాధి. దీన్నే మెనింజెస్‌గా పిలుస్తారు. జ్వరం, తల నొప్పి, మెడభాగం దృఢంగా మారటం వంటి లక్షణాలతో పాటు గందరగోళం, వాంతులు, అపస్మారక స్థితి, అధిక వెలుతురు, అధిక శబ్దాలను తట్టుకోలేకపోవడం వంటి ఇతర లక్షణాలు కనిపిస్తాయి. చిన్న పిల్లల్లో తరచుగా చికాకు, మగత, ఆహారం తీసుకోవడంలో ఇబ్బంది పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ప్రత్యేక పరిస్థితుల్లో మెనింజోకోకల్ బ్యాక్టీరియా ప్రభావం వల్ల దద్దుర్లు సైతం వస్తాయి.

10. గొంతు వాపు
- ఇది స్ట్రెప్టోకోకస్ బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ వ్యాధి. పొదిగే కాలం (లేదా) రోగకారక క్రిములు వృద్ధి చెందే కాలం 3-5 రోజుల పాటు ఉంటుంది. జ్వరం, దగ్గు, గొంతులో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనిలో ఫారిన్‌జైటిస్, టాన్సిలైటిస్, లారింజైటిస్ వంటి పలు రకాలు ఉన్నాయి. ఉప్పు కలిపిన వేడినీటితో తరచూ పుక్కిలించడం, తగిన విశ్రాంతి తీసుకోవడం వంటి వాటి ద్వారా ఉపశమనం కలుగుతుంది.

11. కోరింత దగ్గు
- ఇది బార్డెటెల్లా పెర్ట్యూసిస్ అనే బ్యాక్టీరియా వల్ల చిన్న పిల్లల్లో సాధారణ జలుబుగా ఇన్ఫెక్షన్ మొదలవుతుంది. దగ్గు, స్వల్పంగా జ్వరం కనిపిస్తాయి. నివారణకు DPT టీకాలు వేయాలి.

12. డయేరియా
- సాల్మోనెల్లా, స్టెఫలోకోకస్ వంటి బ్యాక్టీరియా వల్ల సంభవించే వ్యాధి. రోగకారక క్రిములు వృద్ధి చెందే కాలం ఒక రోజు. కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల, వ్యాధిసోకిన వ్యక్తి నుంచి మరో వ్యక్తికి సోకుతుంది.

13. డీసెంట్రీ
- బాసిల్లరీ డీసెంట్రీ వల్ల (లేదా) అమీబా వల్ల సోకే వ్యాధి. వ్యాధి లక్షణాలు 1-4 రోజుల్లో బయటపడతాయి. సల్ఫాగ్వానిడైన్, యాంపిసిలిన్, టెట్రాసైక్లిన్ వంటివి సత్వర ఉపశమనాన్ని కలిగిస్తాయి.

14. కలరా
- ఇది విబ్రియో కలరా వల్ల సంభవిస్తుంది. వ్యాధి లక్షణాలు 1-2 రోజుల్లో కనిపిస్తాయి. ఎరిత్రోమైసిన్, టెట్రాసైక్లిన్, జింక్ సప్లిమెంట్ వల్ల ఉపశమనం లభిస్తుంది.

గమనిక : డయేరియా, డీసెంట్రీ, కలరా వల్ల శరీరంలోని నీరు, లవణాలు నష్టపోవడం వల్ల డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఓరల్ రీహైడ్రేషన్ థెరపీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటివి వ్యాధి తీవ్రతను తగ్గించడంలో సహాయపడతాయి.

15. బోట్యులిజం
- ఆహార పదార్థాల్లో బాసిల్లస్ బుట్యులినం విడుదల చేసే విషపదార్థాల వల్ల కలిగే వ్యాధి. దీని లక్షణాలు 18 గంటల నుంచి 2 రోజుల్లో బయటపడతాయి.

16. ఆంథ్రాక్స్
- ఇది బాసిల్లస్ ఆంథ్రాసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వ్యాపించే వ్యాధి. వ్యాధిసోకిన పశువులు, గుర్రాల వల్ల మరింతగా వ్యాప్తి చెందుతుంది. పెన్సిలిన్, టెట్రాసైక్లిన్‌లు ఉపశమనం కలిగిస్తాయి.

17. ప్లేగు
- మెర్సీరియా పెస్టిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి. ఎలుకల వల్ల వ్యాపిస్తుంది. పొదిగే కాలం 2-10 రోజులు.

18. గనేరియా
- నిస్సేరియా గనేరియా అనే బ్యాక్టీరియా కలిగించే వ్యాధి. లైంగిక సంభోగం వల్ల ఇతరులకు సోకుతుంది. బ్యాక్టీరియా వృద్ధి చెందే కాలం 3-7 రోజుల్లో లక్షణాలు కనపడతాయి. సల్ఫాడ్రగ్స్, పెన్సిలిన్ ఉపశమనాన్ని కలిగిస్తాయి.

తెలుగు అకాడమీ సౌజన్యంతో..

విద్య, ఉద్యోగ సమాచారం

సికింద్రాబాద్‌లో...

సికింద్రాబాద్‌లోని మిలిటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & మెకానికల్ ఇంజినీరింగ్‌లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** ల్యాబొరేటరీ అటెండెంట్, ల్యాబొరేటరీ టెక్నీషియన్, ల్యాబొరేటరీ అసిస్టెంట్, లైబ్రరీ అటెండెంట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- **పరీక్ష తేదీ:** మే 19
- వివరాల కోసం కింది నంబర్లలో సంప్రదించవచ్చు – 82550 01699, 78969 84008

ఏడీఏలో...

ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 23
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అడ్మిన్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ అడ్మిన్ ఆఫీసర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 13
- **వెబ్‌సైట్:** https://www.ada.gov.in

జేఆర్ఎఫ్‌లు...

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 8
- **పోస్టులు:** జేఆర్ఎఫ్, ఎస్ఆర్ఎఫ్
- సబ్జెక్టులు, అర్హతలు, ఎంపిక, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** http://ccras.nic.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- గ్రూప్-డి,ఆర్.ఆర్.బి : కెమిస్ట్రీ, హిస్టరీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

గుప్తుల కాలంలో పత్తి సాగును పేర్కొన్న రచన ?

గ్రూప్-డీ, ఆర్ఆర్‌బీ ప్రత్యేకం
హిస్టరీ

మే 14 తరువాయి

335. నేటి ఆంధ్రప్రదేశ్‌లోని అనేక ప్రాంతాల రాజులను సముద్ర గుప్తుడు తన దక్షిణాపథ దండయాత్ర సందర్భంగా ఓడించాడు. కాని కింది ప్రాంతాల్లో ఒకటి అతని సామ్రాజ్యంలో అతర్భాగం కాదు?
1. కొత్తూరు 2. వేంగీ
3. రాజమండ్రి 4. ఏరండపల్లి

336. 'కవిరాజు' అనే బిరుదును ఈ గుప్త చక్రవర్తుల్లో ఒకరు ధరించారు?
1. మొదటి చంద్రగప్తుడు
2. సముద్రగుప్తుడు
3. రెండో చంద్రగుప్తుడు
4. స్కంధగుప్తుడు

337. ఏ గుప్త చక్రవర్తి నాణేలపై వీణ వాయిస్తున్న బొమ్మ ఉంది?
1. స్కంధగుప్తుడు
2. సముద్రగుప్తుడు
3. మొదటి చంద్రగుప్తుడు
4. రెండో చంద్రగుప్తుడు

338. గుప్తుల కాలంలో అత్యధిక జనసాంద్రత కలిగిన ప్రముఖ రహదారి ప్రాంతం పేరు? (వర్తక-వ్యాపారం కొనసాగిన మార్గం)
1. ఉత్తరాపథం 2. దక్షిణాపథం
3. పశ్చిమ మార్గం 4. తూర్పుమార్గం

339. గుప్తుల కాలంనాటి ప్రముఖ రహదారియైన 'ఉత్తరాపథం' ఏ ప్రాంతాలను కలిపేది?
1. తక్షశిల నుంచి మధుర వరకు
2. పాటలీపుత్రం నుంచి ఏరండవల్లి వరకు
3. వారణాసి నుంచి సువర్ణ గిరి వరకు
4. కాశ్మీర్ నుంచి వైశాలి వరకు

340. భారతదేశ చరిత్రలో 'సతి' ఆచారాన్ని మొదటిసారి ప్రస్తావించిన శాసనం?
1. బిల్సా శాసనం
2. అలహాబాద్ శాసనం
3. ఎరాన్ శాసనం 4. మస్కి శాసనం

341. గుప్తుల కాలంలో అశ్వపతి, మహాశ్వపతి అనే బిరుదులు గల అధికారులు సైన్యంలో విభాగానికి చెందినవారు?
1. గజబలం 2. కాల్బలం
3. అశ్వ బలం 4. నౌకా బలం

342. రామగుప్తుని భార్య పేరు?
1. కంచనదేవి 2. ధ్రువాదేవి
3. ప్రభావతి 4. మందాకిని

343. సముద్ర గుప్తునికి సమకాలికుడైన సింహళరాజు?
1. రవివర్మ 2. మేఘవీర వర్మ
3. కీర్తివర్మ 4. మేఘవర్ణుడు

344. నాట్యదర్పణం అనే గ్రంథ రచయిత?
1. అభినవగుప్తుడు 2. రాజశేఖరుడు
3. రామచంద్రుడు 4. విశాఖదత్తుడు

345. 'వాసవ దత్త' రచయిత?
1. సుబంధు 2. విదీశకుడు
3. కాళిదాసు 4. శూద్రకుడు

346. 'సేతుబంధం' అనే ప్రాకృత రచన కర్త?
1. శూద్రకుడు 2. విశాఖదత్తుడు
3. ప్రవర సేనుడు 4. భట్టనారాయణ

347. రచనల్లో ఒకటి 'వ్యాకరణ శాస్త్రానికి' సంబంధించి నది కాదు?
1. అష్టాధ్యాయి 2. అమరకోశం
3. కసిక 4. మహాభాష్యం

348. పాటలీపుత్రం నుంచి ఉజ్జయిని తన రాజధానిని మార్చిన గుప్తరాజు?
1. సముద్రగుప్తుడు 2. స్కంధగుప్తుడు
3. రామగుప్తుడు
4. రెండో చంద్రగప్తుడు

349. గుప్తుల కాలంలో తూర్పు తీరంలోని ముఖ్య ఓడరేవు?
1. భరుకచ్ఛం 2. తామ్రలిప్తి
3. మసూలి 4. నాగపట్నం

350. గుప్తుల కాలంలో దేశీయ - విదేశీయ వ్యాపారంలో ప్రధాన పాత్రను పోషించిన పశ్చిమ తీరంలోని ఓడరేవు?
1. భరుకచ్ఛం 2. మసూలి
3. నాగపట్నం 4. కావేరిపట్నం

351. గుప్తుల కాలంలో అధిక సంఖ్యలో జారీ చేసిన నాణేలు?
1. బంగారు నాణేలు
2. వెండి నాణేలు
3. రాగి నాణేలు 4. పైవన్నీ

352. ఇండోర్ తామ్ర శాసనం ఏ గుప్త రాజుకు చెందింది?
1. కుమార గుప్తుడు 2. బుధగుప్తుడు
3. రామగుప్తుడు 4. స్కంధగుప్తుడు

353. గుప్తుల కాలంలో వస్త్ర పరిశ్రమకు ముఖ్య కేంద్రం?
1. బనారస్ 2. అపరాంత
3. మధుర 4. పాటలీపుత్రం

354. గుప్తుల కాలంలో మేలు రకానికి చెందిన' ఇనుము- ఉక్కు' దేశంలో అత్యధికంగా లభిస్తున్నాయని పేర్కొన్న రచన?
1. ఫాహియాన్ రచన
2. మొగస్తనీస్
3. అజ్ఞాత నావికుడి 'పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ'
4. ఇత్సింగ్ వర్ణన

355. 'పంచ సిద్ధాంతి'క రచయిత?
1. వరాహమిహిరుడు 2. కాళిదాసు
3. ఆర్యభట్టు 4. బ్రహ్మగుప్తుడు

356. 'అష్టాంగ సంగ్రహ'మనే గ్రంథాన్ని వాగ్భటుడు రచించాడు. ఈ గ్రంథంలో ఏ విషయాన్ని చర్చించాడు?
1. దౌత్య నీతి 2. గూఢా చారి వ్యవస్థ
3. వైద్యశాస్త్ర వివరాలు
4. వాస్తు సూత్రాలు

357. రోమన్ సామ్రాజ్యంతో భారీ ఎత్తున విదేశీ వ్యాపారం భారతీయ రాజులు కొనసాగించారని తెలిపే రచనల్లో ప్రముఖమైంది?
1. పెరిప్లస్-ఆఫ్-ది- ఎరిత్రియన్-సీ
2. ఇండికా 3. సీ-యూ-కీ
4. ప్లీనీ రచన

358. గ్రీకు- రోమన్‌లు భారతదేశం నుంచి అత్యధిక ప్రీతితో దిగుమతి చేసుకున్న సుగంధ ద్రవ్యాల్లో ఒకటి?
1. లవంగాలు 2. శొంఠి
3. మిరియాలు
4. లవంగం- పట్టా ఆకు

359. కింది వారిలో రాణి దత్తాదేవి కుమారుడు ఎవరు?
1. సముద్రగుప్తుడు
2. స్కందగుప్తుడు
3. రెండో చంద్రగుప్త విక్రమాదిత్యుడు
4. రామగుప్తుడు

360. గుప్తుల కాలం నాటి ముత్యాల కంఠాభరణాల పేర్లను తెలిపే సుదీర్ఘమైన పట్టికను ఇచ్చే రచన?
1. బృహత్ కథా మంజరి
2. బృహత్ సంహిత
3. బృహత్‌కథా శ్లోక సంగ్రహం
4. కథా సరిత్సాగరం

361. గుప్తుల కాలంలో పత్తి సాగును గురించి వివరంగా పేర్కొన్న రచన ?
1. అమర కోశం 2. నీతిసారం
3. రుతుసంహారం 4. ముద్రారాక్షసం

362. రెండో చంద్రగుప్త విక్రమాదిత్యునికి సమాకాలికుడైన పారశీక చక్రవర్తి?
1. అర్థాషీర్ 2. మొదటి డేరియస్
3. రెండో డేరియస్ 4. పైవేవికావు

363. బైజెంటైన్ సామ్రాజ్యంలోకి వచ్చిన భారతీయ దిగుమతుల సుదీర్ఘ పట్టికను ఎవరు ఇచ్చారు?
1. కాస్మోస్ 2. హెరీమిషియస్-III
3. జస్టీనియన్ 4. ఫ్రాంక్లిన్

364. గుప్తుల కాలంలో 'పూగ' అనే పదం దేన్ని సూచిస్తుంది?
1. చేతివృత్తుల వారి శ్రేణి
2. వర్తకుల సమూహం
3. వ్యాపారుల శ్రేణి 4. పైవేవికావు

365. స్కందగుప్తుని కాలంలో ఇంద్రపురంలో ప్రసిద్ధమైన తేలికశ్రేణి(నూనె తయారీ పనివారి శ్రేణి) ఉండేది? దీని అధ్యక్షుడు ఎవరు?
1. జీవంతుడు 2. మాఘుడు
3. శర్వవర్మ 4. పైవేవికావు

366. స్కందగుప్తుని బీహార్ శిలాస్తంభ శాసనంలో పేర్కొన్న గొల్మికుడు ఎవరు?
1. మార్కెట్లపై అధికారి
2. అటవీ పర్యవేక్షణాధికారి
3. పన్ను వసూలు అధికారి
4. పైవేవికావు

367. చైనాను 'పట్టు భూమిగా' వర్ణించిన వాడు?
1. తారానాథ్ 2. కాస్మోస్
3. ఇత్సింగ్ 4. పైవేవికావు

368. గుప్తుల కాలంలో సార్థవాహుడు లేదా బిడారి అనే వ్యాపారులుండేవారు. వారు చేసే వ్యాపారం ఏది ?
1. అశ్వాలను అమ్మటం
2. సుదూర ప్రాంతాలకు సరుకు రవాణా చేసి అమ్మటం
3. ఏనుగులను అమ్మటం
4. దగ్గర ప్రాంతాలకు సరుకు రవాణ చేసి అమ్మటం

369. ప్రాచీన ఓడరేవుల్లో ఒకటైన భరుకచ్ఛం నేడు ఏ రాష్ట్రంలో ఉంది?
1. బీహార్ 2. ఆంధ్రప్రదేశ్
3. గుజరాత్ 4. కేరళ

370. సంగమయుగపు తొలి 'చోళరాజుల రాజధాని కింది వాటిలో ఒకటి?
1. భరుకచ్ఛం 2. కయాల్
3. చౌల్ 4. కావేరీ పట్నం

371. పెరిప్లస్, టాలమీ రచనల్లో ప్రస్తావించిన, క్రీ.శ రెండో శతాబ్దపు ఓడరేవు అయిన మౌజిరిస్ ఏ తీరంలో ఉంది?
1. కొంకన్ తీరం 2. మలబార్ తీరం
3. కోరమండల్ తీరం 4. పైవేవికావు

372. ప్రాచీన కాలంలో 'సోపార' గొప్ప ఓడరేవు పట్టణం, అంతేకాక ఒక?
1. వ్యాపార కేంద్రం 2. విద్యాకేంద్రం
3. బౌద్ధమత కేంద్రం
4. పారిశ్రామిక శిక్షణ కేంద్రం

373. 'తామ్రలిప్తి' ఓడరేవు పట్టణం నేడు ఏ రాష్ట్రంలో ఉంది?
1. పశ్చిమబెంగాల్ 2. బీహార్
3. గుజరాత్ 4. అస్సోం

374. కాళిదాసు తన 'మేఘదూతం'లో ఏ పట్టణం సిరిసంపదలకు నిలయంగా పేర్కొన్నాడు?
1. కావేరి పట్నం 2. విదిష
3. సోపార 4. పైఠాన్

375. వీరిలో ఒకరు డబ్బు వడ్డీకిచ్చే వడ్డీ-వ్యాపారులుగా వ్యవహరించారు?
1. సార్థవాహులు 2. గ్రామికులు
3. నగర శ్రేష్ఠులు 4. నగరికులు

376. ఏ తూర్పు తీరంలోని ఓడరేవుల్లో చైనా, ఇండోనేషియా, శ్రీలంక భారీ ఎత్తున వ్యాపారాన్ని నిర్వహించాయి?
1. కొంగడ 2. కదుర
3. తామ్రలిప్తి 4. సతగావ్

377. రోమన్ చక్రవర్తుల తరహా బంగారు నాణేలను ముద్రించిన తొలి భారతీయ పాలకులు?
1. శుంగులు 2. కుషాణులు
3. గుప్తులు 4. కాణ్వాయనులు

378. ఏ రోమన్ చక్రవర్తి పాలనకాలంలో భారతదేశంలో రోమన్ సామ్రాజ్య విదేశీ వ్యాపారం చాలా బలపండి?
1. క్లాడియస్ 2. అగస్టస్
3. ట్రాజన్ 4. నీరో

379. ఫాహియాన్(క్రీ.శ.399-414) గుప్త సామ్రాజ్యం సందర్శించిన కాలంలో, అతడు సందర్శించలేని ప్రదేశం?
1. శ్రావస్తి 2. తక్షశిల
3. తామ్రలిప్తి 4. కాంచీపురం

380. గుప్తుల కాలంలో ప్రజలపై పన్నుల భారం లేదని పేర్కొన్న చైనా యాత్రికుడు?
1. హుయన్‌త్సాంగ్ 2. ఫాహియాన్
3. ఇత్సింగ్ 4. పై ముగ్గురూ

381. మాఘకవి రచన ?
1. శిశుపాలవధ 2. రఘువంశం
3. మేఘదూతం
4. దశకుమార చరిత్ర

382. 'భూమర' శివాలయం ఏ రాష్ట్రంలో ఉంది?
1. బీహార్ 2. పశ్చిమబెంగాల్
3. మధ్యప్రదేశ్ 4. ఉత్తరప్రదేశ్

383. గుప్తరాజుల కాలం నాటి ఒక ప్రసిద్ధ దేవాలయ వేదిక వెలుపలివైపు శ్రీకృష్ణుని బాల్యక్రీడలు, కొన్ని రామాయణ శిల్పాలు చెక్కారు. ఆ గుడి ఏది?
1. భూమార శివాలయం
2. దేవ్‌గఢ్‌లోని దశావతార దేవాలయం
3. తిగావ విష్ణుదేవాలయం
4. సాంచీ ఆలయం

384. 'క్రిస్టియన్ టోపోగ్రఫీ'అనే గ్రీకు రచన ఎవరిది?
1. మెగడ్‌స్తనీస్ 2. సెల్యుకస్
3. ప్లీనీ 4. కాస్మాస్

385. కామందుకుని రచన ?
1. దేవీ చంద్రగుప్తం 2. ముద్రారాక్షసం
3. కావ్యమీమాంస 4. నీతిసారం

386. ఏ గుప్త చక్రవర్తికాలం చివరి దశలో జరిగిన హూణ దండయాత్ర గుప్తుల ఆర్థికాభివృద్ధిని దెబ్బతీసింది?
1. స్కందగుప్తుడు 2. చంద్రగుప్తుడు
3. సముద్రగుప్తుడు 4. రామగుప్తుడు

387. ఢిల్లీ సమీపాన ఉన్న మొహ్రౌలి స్తంభం గుప్తులకాలం నాటి కళా నైపుణ్యతను ప్రదర్శిస్తుంది?
1. శిల్పకళను 2. వాస్తుకౌశలాన్ని
3. లోహాలను కరిగించి పోతపోసే పద్ధతి
4. భవన నిర్మాణ కౌశలాన్ని

388. సముద్రగుప్తుని రాజధాని?
1. పాటలీపుత్రం 2. కామరూప
3. విదిశ 4. మధుర

జవాబులు

335.3	336.2	337.2	338.1
339.1	340.3	341.3	342.2
343.4	344.3	345.1	346.3
347.2	348.4	349.2	350.1
351.1	352.4	353.1	351.3
355.1	356.3	357.1	358.4
359.3	360.2	361.1	362.1
363.3	364.2	365.1	366.2
367.2	368.2	369.3	370.4
371.2	372.2	373.1	374.2
375.3	376.3	377.2	378.1
379.4	380.2	381.1	382.3
383.2	384.4	385.4	386.1
387.3	388.1		

తెలుగు అకాడమీ సౌజన్యంతో..